తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
31 ఆగష్టు 2025
పేజీలు : 8

## ఆస్తి తగాదాలతో చిన్నమ్మను హతమార్చిన తనయుడు

**మృతురాలు ఏడు నెలల గర్భవతి**

**ఇల్లందకుంట మండలం.. టేకుర్తి లో ఘటన..**



**కరీంనగర్ జిల్లా బ్యూరో / ఇల్లందకుంట, ఆగస్టు 30 (జనంసాక్షి) :**
ఆస్తి తగాదాతో తన తండ్రి చేసుకున్న రెండో భార్యను మొదటి భార్య కుమారుడు విచక్షణారహితంగా కత్తితో గొంతు కోసి హత్య చేసిన సంఘటన కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇల్లందకుంట మండలంలోని టేకుర్తి గ్రామానికి చెందిన ఒగ్గు కళాకారుడు ముద్రబోయిన రాములు కు రేణుకతో వివాహం జరిగింది. ఆమెకు ఇద్దరు కుమారులు. ఇద్దరి మధ్యన మనస్పర్ధలు వచ్చాయి. దీంతో రాములు సైదాపూర్ మండలంలోని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన తిరుమల ని (29) రెండో వివాహం చేసు కున్నాడు. అప్పటి నుండి కుటుంబ సభ్యుల మధ్య తగాదాలు జరుగుతుం డడంతో ఇద్దరితో వేరువేరుగా కాపురం పెట్టాడు. ప్రస్తుతం ఆమె ఏడు నెలల గర్భవతి, ఇటీవల కాలంలో రెండవ భార్య పేరిట రాములు ఆస్థిరాస్తాడని తెలియడంతో మొదటి భార్య తన ఇద్దరు కుమారులతో కలిసి పంచాయితీ పెట్టింది. పలుమార్లు కుటుంబ సభ్యులకు సంబంధించిన పంచాయతీ విషయం పోలీస్ స్టేషన్కు సైతం చేరింది. ఆస్తి రెండో భార్య పేరిట తన తండ్రి రాస్తాడని భావించిన మొదటి భార్య రెండో కొడుకు బన్నీ వ్యవసాయ పనులకు వెళ్లి వచ్చి ఇంటిలో ఒంటరిగా ఉన్న మిగతా 9లో




## ప్రతి ఒక్క మైనారిటీ విద్య పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**"మైనారిటీ ఎడ్యుకేషన్-వెల్ఫేర్ మీట్" కు హాజరైన తెలంగాణ మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ..**

**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 30 (జనంసాక్షి) :**
కరీంనగర్లోని ఒక ప్రైవేటు సమావేశ మందిరంలో ముస్లిం గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన మైనారిటీ ఎడ్యుకేషన్-వెల్ఫేర్ మీట్ సమావేశానికి తెలంగాణ మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ హాజరయ్యారు. ఈ సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ... మైనారిటీలు ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా, ఉద్యోగం, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని పలు రంగాల్లో రాణించాలని అన్నారు. మైనారిటీ విద్యార్థుల కోసం రాష్ట్రంలో ఏర్పాటుచేసిన ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను, వివిధ సౌకర్యాలను వినియోగించుకోవాలని అన్నారు. మైనారిటీ పట్టభద్రులు అన్ని రకాల వృత్తులు, రంగాలు కంపెనీలు సంస్థల్లో రాణించాలని ఆకాంక్షించారు. మైనారిటీల ఉన్నత విద్యను ప్రోత్సహిస్తానని, అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు. ప్రతి ఒక్క మైనారిటీ విద్య పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఉన్నత విద్యాభ్యసించాలని సూచించారు. తద్వారా సమాజంలో విభిన్న రంగాల్లో రాణించవచ్చని అన్నారు.

## కమిషన్లకు కేరాఫ్ అడ్రస్ పుట్ట మధు..!

**విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షులు ఎస్.ఎస్.అన్వర్**

**మంథని, (జనంసాక్షి) :**
కమిషన్లకు కేరాఫ్ అడ్రస్ పుట్ట మధు..! అని, ఆయన మాటలు చూస్తుంటే దొంగే దొంగ అని అరిచినట్లు ఉందని కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షులు ఎస్.ఎస్. అన్వర్, సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు లు ఆరో పించారు. తాను ఎమ్మెల్యేగా, జడ్పీ చైర్మన్ గా ఉన్నప్పుడు ముందు కమిషన్లు ఇస్తేనే అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టిన చరిత్ర నీది కాదా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ఎన్నికల సమ యంలో ఇల్లు సైతం లేని నీకు.. కోట్లాది రూపా యల రాజగృహ ఇంద్రభవనం, మిగతా 2లో



## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**కలెక్టర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి**



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 30 (జనం సాక్షి) :**
నిజామాబాద్ జిల్లాలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా మెండోరా మండలం పోచంపాడ్ లో గల శ్రీరాంసాగర్ రిజర్వాయర్ ను శనివారం జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాలకు పెద్ద ఎత్తున ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్న వరద ప్రవాహాన్ని పరిశీలించారు. రిజర్వాయర్లో నీటిమట్టాన్ని పరిశీలించి ప్రాజెక్టు కు చెందిన అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎగువన గల గైక్వాడ్, విష్ణుపురి ప్రాజెక్టులు, బాలేగాం, బాబ్లీ బ్యారేజీలతో పాటు నిజాంసాగర్, గడ్డెన్నవాగు, కౌలాస్ నాల, లెండి ప్రాజెక్టుల మిగులు జలాలు గోదావరి, మంజీర ద్వారా వచ్చి చేరుతుండటంతో ఎస్సారెస్పీకి వరద ప్రవాహం పోటెత్తుతోందని అన్నారు. ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ ఏరియాలతో పాటు దిగువన గల లోతట్టు గ్రామాల పరిస్థితి గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సారెస్పీ పూర్తి స్థాయి నీటి మట్టం 1091.00 అడుగులు, 80.5 టీఎంసిలకు గాను, ప్రస్తుతం 1084.5 అడుగులు, 58.357 టీఎంసిల వద్ద నీరు నిలువ ఉందని తెలిపారు. పరీవాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు మిగతా 9లో

## వరద నీరు తగ్గిన తర్వాత పోచారం ప్రాజెక్టు పర్మినెంట్ పనులు రిపేర్ చేయిస్తాం: కలెక్టర్



**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 30 జనంసాక్షి..**
వరుసగా కురిసిన అధిక వర్షాల వలన కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం ప్రాజెక్టులోకి ప్రాజెక్టు కెపాసిటీకి మించి వరద నీరు రావడంతో కోతకు గురికావడంతో పోచారం ప్రాజెక్ట్ ఆనకట్టకు జరుగుతున్న పునరుద్ధరణ పనులను కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 103 సంవత్సరాల క్రితం 70 వేల క్యూసెక్కుల కెపాసిటీతో నిర్మించిన ఈ పోచారం ప్రాజెక్టులోకి ఈనెల 27వ తేదీన 1.8 లక్షల క్యూసెక్కుల వరద నీరు రావడంతో ఆనకట్ట కొంచెం దెబ్బతిన్నదని ఈ విషయాన్ని గమనించిన ఇరిగేషన్ మరియు రెవెన్యూ అధికారులు ఎల్లారెడ్డి ఆర్డిఓ పార్థసింహా రెడ్డి పర్యవేక్షణలో మరియు ఎల్లారెడ్డి శాసనసభ్యులు,స్థానిక ప్రజల సహకారంతో తక్షణ మరమ్మతులు నిర్వహించి ప్రాజెక్టును ప్రమాదం నుంచి కాపాడడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పోచారం ప్రాజెక్టు పునరుద్దీకరణ పనుల్లో మిగతా 9లో

## కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు



**మెట్ పల్లి, ఆగస్టు 30,(జనం సాక్షి)**మాజీ జడ్పిటిసి లక్ష్మీ – శ్రీనివాస్ రెడ్డిల కుమారుడు శ్రీకర్ వాగులో బుధవారం వినాయకుని తరలించే క్రమంలో పెద్దాపూర్ సమీపంలో ట్రాక్టర్ అదుపు తప్పి వాగులో పడిపోయింది ఈ ప్రమాదంలో నలుగురిలో ముగ్గురు సురక్షితంగా ప్రమాదం నుండి బయటపడగా శ్రీకర్ మాత్రం వాగులో గల్లంతయినా విషయం తెలుసుకున్న టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు మాజీ జడ్పిటిసి కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారితో వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ కూన గోవర్ధన్ కిసాన్ సెల్ జాయింట్ కోనేటర్ వాకిట్ సత్యం రెడ్డి మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా,టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, మండల అధ్యక్షులు కొమ్ముల చిన్న రెడ్డి,నాయకులు నాగరాజ్,గిరిధర్ కల్లెడ గంగాధర్, రాజశేఖర్ రెడ్డి,ఇప్పపెల్లి గణేష్, జాఫర్, అశోక్ రాహుల్,సమీర్,శ్రీకాంత్,రాజేందర్,వెంకటేష్, తదితరులు ఉన్నారు.

# పంటలకు నష్టపరిహారం చెల్లించాలి



**గంభీరావుపేట ఆగస్టు 30 (జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మానేరు వాగు పరివాహ ప్రాంతాలు రైతుల పంట పొలాలు వరద ఉధృతకి కొట్టుకపోయి తీవ్ర నష్టం వాటిల్లడంతో పంట పొలాలను పరిశీలించడానికి బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో చేపట్టగా ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి విచ్చేసి వరద తాకిడికి దెబ్బతిని కొట్టుకపోయిన పంట పొలాలను పరిశీలించినారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గోపి మాట్లాడుతూ మానేరు పరివాహ ప్రాంత పంట పొలాల వరద తాకిడికి పూర్తిగా దెబ్బతిని నష్టం వాటిల్లిన రైతులకు ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ అధికారులు సర్వే చేపించి పూర్తిస్థాయిలో పంట పొలాల రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు అలాగే స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ రైతులపై ఎలాంటి స్పందన లేదని ఈ ప్రాంత ప్రజల ఓట్లతో గెలిచి ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడం శోచనీయమని వారు ఎమ్మెల్యేగా ఉండి ప్రజల జీతం తీసుకుంటూ ఈ ప్రాంత ప్రజల కోసం మాట్లాడకపోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పంట పొలాలను సర్వే చేయించి ఎకరానికి 25 వేల రూపాయలతో పాటు పూర్తిగా దెబ్బతిని సాగుకు పనికిరాకుండా పోయిన పంటలకు 50 వేల రూపాయలు నష్టపరియాలయం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్. మాజీ అధ్యక్షులు గంట అశోక్. దేవసాని కృష్ణ. తిరుపతి రెడ్డి. ప్రధాన కార్యదర్శి విగ్నేష్ కృష్ణ కాంత్ యాదవ్. మాజీ ఎంపిటిసి వాజిద్ . రాజిరెడ్డి. డాక్టర్ సత్యనా రాయణ. వాజిద్. నాగరాజు. బిజెపిజిల్లా నాయకులుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి అంటేనే బిఆర్ఎస్ పార్టీ.. మండల అధ్యక్షుడు వెంకటస్వామి



**గంభీరావుపేట ఆగస్టు 30 (జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సమావేశానికి సెస్ డైరెక్టర్ నారాయణ రావు. లక్ష్మణ్. కమలాకర్ రెడ్డి విచ్చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి అధికార ంలోకి వచ్చిన 20 నెలలు గడుస్తున్న గంభరావుపేట మండలానికి ఏం అభివృద్ధి చేశారని చెప్పాలని అన్నారు గతంలో హై లెవెల్ బ్రిడ్జి కి కేటీఆర్ మంజూరు చేస్తే 20 నెలలు అధికారంలో ఉండి బ్రిడ్జి పనులను చేపట్టకుండా 17 కోట్లు బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం 10 కోట్ల 60 లక్షలు వెచ్చించి పనులు మాత్రం చేపట్టకుండా అధికారంలో ఉండి కూడా ప్రతిపక్ష పార్టీపై మాట్లాడడం కాంగ్రెస్ పార్టీకి చేతగాని తనమని అన్నారు ఇప్పటికైనా త్వరితగా అభివృద్ధి పనులను చేపట్టి మండలాన్ని డబుల్ రోడ్డు తో పాటు సుందరీకరణ పనులను చేపట్టాలని టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ సెస్ డైరెక్టర్ నారాయణ రావు. సింగిల్ విండో డైరెక్టర్ భూపతి సురేందర్. పట్టణ అధ్యక్షులు వెంకట యాదవ్. మాజీ ఎంపిటిసి లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి. దయాకర్ రావు. చీరాల వెంకటస్వామి. గంట్యాడపు రాజు. రాజారాం. రాజేందర్ లింగం యాదవ్. లక్ష్మణ్.. వహీద్. చెవుల మల్లేశం. ఎగదండి స్వామి. మాజీ సర్పంచులు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జీవకోటికి ప్రాణాధారం నీరే



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 (జనంసాక్షి)**జీవకోటికి ప్రాణాధారం నీరే నని మూలవాగులో మీరు వస్తున్న సందర్భంగా పట్టణ బిఆర్ఎస్ శాఖ ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములవాడ పట్టణ ప్రజలకు మూలవాగు గంగమ్మ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నామన్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో మూలవాగు జలకళ సంతరించుకున్న సందర్భం లో ఈ సంవత్సరం కూడా గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. గంగమ్మ తల్లికి పూలు, పండ్లు, చీర సారెగా అందజేసి పసుపు కుంకుమ నీళ్లలో కలిపి అమ్మవారిని ఆశీర్వదించమని కోరుకున్నారు. జీవకోటికి ప్రాణాధారం నీరే కాబట్టి ఆటూ రైతాంగానికి పంటలు సంవృద్ధిగా పండాలనీ,ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి,నిమ్మశెట్టి విజయ్,మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు,మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు సిరిగిరి చందు,నరాల శేఖర్,జోగిని శంకర్,ముద్రకోళ వెంకన్న, కందుల క్రాంతికుమార్,కోండ కనకయ్య,నాయకులు నరాల దేవేందర్,ప్రసాద్ రావు,సందీప్,వాసాల శ్రీనివాస్, మ్యాకల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## క్యాంప్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ప్రారంభం చేసిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి శ్రీధర్ బాబు వీడియో కాన్ఫరెన్స్ ను ప్రారంభించారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో వీడియో కాన్ఫరెన్స్ లో మంథని లోని భారీ వర్షాల వల్ల రైతులకు జరిగిన పంట నష్టాన్ని వ్యవసాయ అధికారుల ద్వారా సర్వే చేపించి ప్రభుత్వానికి పంపించాలని, ప్రభుత్వం నుండి నష్టపరిహారాన్ని అందించాలని, వర్షాలతో కూలిన ఇండ్లను గుర్తించి వారికి నష్టపరిహారాన్ని అందించాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని కోరారు. హైదరాబాద్ క్యాంప్ కార్యాలయంలో నుండి నేరుగా మంత్రి శ్రీధర్ బాబు తో వీడియో కాన్ఫరెన్స్ ముఖాముఖి నిర్వహించడం జరుగుతుందని, మంథనిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రతి వారం (నియోజకవర్గంలో కార్యక్రమం లేని రోజులు మాత్రమే) నియోజకవర్గంలోని ప్రజలు సమస్యలను వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి కి వివరించవచ్చని తెలిపారు. వారంలో కొన్ని రోజులు ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు హైదరాబాద్ క్యాంప్ కార్యాలయం నుండి నేరుగా మంథని క్యాంప్ కార్యాలయంలో ఉన్న ప్రజలతో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడనున్నారు. మంథని నియోజకవర్గంలోని ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు ఏలాంటి పనులు ఉన్న క్యాంప్ కార్యాలయంలో నేరుగా ఉదయం మంత్రి శ్రీధర్ బాబు తో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడవచ్చు అని తెలిపారు. మీరు మీ సమస్యకు సంబంధించిన విషయంపై వినతిపత్రంతో పాటు వాటికి సంబంధించిన ఆధారాలతో ఎవరికి మాట్లాడాల్సి ఉంది, ఇలాంటి పూర్తి రావా ల్సి ఉంటుం దన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ప్రతి వారంలో రోజులు తేదీలను, సమ యాన్ని మంత్రి క్యాంప్ కార్యాలయం గ్రూ పులో ముందు రోజు తెలపడం జరుగుతుందన్నారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి నాయకులు



ముస్తాబాద్ ఆగస్టు 30 (జనం సాక్షి) భారతీయజనతా పార్టీ ముస్తాబాద్ మండల కేంద్రంలోని బిజెపి మండల అధ్యక్షులు సొల్లా క్రాంతికుమార్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిజెపి నాయకులు ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు క్రాంతి కుమార్ మాట్లాడుతూ బిహర్ ఓటర్ యాత్ర సభలో మహమ్మద్ రిజ్వి నరేంద్ర మోదీ తల్లిని దూషించడం చాలా బాధాకరమైన విషయం, నరేంద్ర మోడీ భారతదేశం ప్రజలు మెచ్చిన నాయకుడు అలాంటి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం బుద్ధిసులై మాట్లాడతారు మండల కేంద్రంలో రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, కరెడ్ల మల్లారెడ్డి,కోల కృష్ణ,కస్తూరి కార్తీక్ రెడ్డి,బాధ నరేష్,చికోటి మహేష్,చిట్టినేని శ్రీనివాస్ రావు,మీస శంకర్, మీస శంకర్,నర్ర ప్రశాంత్ రెడ్డి,పెంజర్ల కళ్యాణ్, రాయం రాజు బిజెపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ యువ నేత కనవేన సతీష్ జన్మదిన వేడుకలు



**సుల్తానాబాద్,ఆగస్టు 30(జనంసాక్షి) :** సుల్తానాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ బి ఆర్ఎస్ యువ నేత రెండవ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ ఆశావాహ అభ్యర్థి కణవేన సతీష్ జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణులు అభిమానుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కనవేన సతీష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అభిమానులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కణవేన సతీష్ రానున్న రోజులలో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, రాజకీయరంగంలో ఉన్నత పదవులను అధిరోహించాలని వారు కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ, సతీష్ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటున్నాడని వారు కొనియాడారు. ఆపదలో పెద్దన్నల వ్యవహరిస్తూ రెండో వార్డు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తున్నారని పేర్కొన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో రెండోవ వార్డు నుండి బి ఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా విజయం సాధిస్తారని వారు తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నాయకత్వంలో సతీష్ బి ఆర్ఎస్ పార్టీని మున్సిపల్ లో బలోపేతం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పో న్నం శివ, మోయిజ్, అరవింద్, సమీర్, గెల్లు రాకేష్, గుండా రమేష్, జంగా సతీష్, బెల్లాల అనిల్, కూకట్ల అభి, శ్రీను, రాము, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీతా రామచంద్రస్వామి దేవాలయంలో,ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నేతలు

**సుల్తానాబాద్,ఆగస్టు 30(జనంసాక్షి) :** సుల్తానాబాద్ మండలం, ఐతరాజ్ పల్లి గ్రామంలోని శ్రీ సీతా రామచంద్రస్వామి దేవాలయంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ మినుపాల ప్రకాష్ రావు కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు, గర్రెపల్లి మాజీ సర్పంచ్ పడాల అజయ్ గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్,కిసాన్ సెల్ మండలఅధ్యక్షులు పన్నాల రాములు, కల్లేపల్లిజానీ,మాజీ సర్పంచ్‌లు సత్యనారాయణ రావు, గుజ్జే టివెంకన్న, సీనియర్ కాంగ్రెస్ నేత,నారాయణపూర్ మాజీ ఎంపీటీసీ మండల రమేష్,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బక్కయ్య, మాజీ డైరెక్టర్ కొమురవెల్లి చక్రధర్ కాంగ్రెస్ యువ నాయకులు దాసరి సతీష్, రాజిరెడ్డి, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం ప్రతీ కార్యకర్త



కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తాయని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం తథ్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని ప్రకాష్ రావు పిలుపునిచ్చారు.

## కరీంనగర్‌లో ఘనంగా పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మానం




**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 30 (జనంసాక్షి) :** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ హోదాల్లో సుదీర్ఘకాలం పాటు విశేష సేవలందించి శనివారం రోజు పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులను కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ పొందిన వారిలో కరీంనగర్ సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేసిన జె.రాజయ్య (42), సి ఎస్ బి లో ఎస్సైగా పనిచేస్తున్న ఎంఏ మజీద్ (42), గంగాధర పిఎస్ లో ఎస్సైగా పనిచేస్తున్న పి. బాపు (42), ఉన్నారు. వీరంతా తమ ఉద్యోగ జీవితంలో పోలీసు శాఖకు అంకితభావంతో సేవలందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ ఒక సాధారణ ప్రక్రియ అని, అయితే అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు. పోలీసు అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని ఆయన గుర్తు చేశారు. పదవీ విరమణ పొందుతున్న అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అనంతరం, పోలీస్ కమీషనర్ స్వయంగా పదవీ విరమణ పొందుతున్న అధికారులను పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి వారికి జ్ఞాపికలను అందజేసి, వారి భవిష్యత్తుకు కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీం రావు రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి (సంక్షేమం), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పదవి విరమణ వేడుకలు

**చొప్పదండి, ఆగస్టు 30 (జనం సాక్షి):** చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ఇనుగుర్తి సత్యనారాయణ ఉద్యోగ విరమణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సమావేశానికి ఎంఈఓ పి. మోహన్, మాజీ జెడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య ,మాజీ మార్కెట్ చైర్మన్‌కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ సత్యనారాయణ సేవలు అభినందనీయం అని , క్రమశిక్షణ, కష్టపడే మనస్తత్వం, సహనం వల్లనే ఇంతటి ఘనతను సాధించి అందరి అభిమానాన్ని చూరగొ న్నారని కొని యాడారు. అన్ని వృత్తుల్లో కెల్ల ఉపాధ్యాయ వృత్తి ఉత్తమ మైనదని వృత్తిపట్ల అంకితభావంతో కృషిచేసిన ఉపాధ్యాయులు విద్యార్థుల హృదయాలలో చిరస్థాయిగా నిలచిపోతారని అన్నారు. అవసరమని



పాఠశాలకు సత్యనారాయణ ఎనలేని సేవలు అందించారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని సత్యనారాయణ గారిని ఘనంగా సన్మానించారు.

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం



సుల్తానాబాద్,ఆగస్టు 30(జనంసాక్షి) : మండలం లోని కనుకుల గ్రామం లో శనివారం గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి పెద్దపల్లి రాధా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ధనలక్ష్మి,మండల ట్రైనర్ బండారి మమత తో పాటు సి ఏ,రజిత పాల్గొన్నారు. ఈ సంస్థ ద్వారా మహిళలకు 50 శాతం సబ్సిడీపై కుట్టు మిషిన్లు అందజేయడం తోపాటు నెలరోజులపాటు ఉచిత శిక్షణ తోపాటు సర్టిఫికెట్లు,ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇట్టి అవకాశాన్ని గ్రామాలలోని మహిళలు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా,గ్రామ స్వరాజ్య సంస్థ కు కృతజ్ఞతలు తెలిపారు.

## శివాలయంలో గణనాథునికి ఘన నైవేద్యం

### 216 రకాల మహా నైవేద్యం సమర్పించిన భక్తులు

**సుల్తానాబాద్,ఆగస్టు 30(జనంసాక్షి) :** గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం స్థానిక శివాలయంలో గణనాథునికి భక్తులు 216 రకాల తో కూడిన మహా నైవేద్యాన్ని అర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడో రోజు ప్రత్యేక పూజలో భాగంగా గణనాథుని మహిళలు భక్తిశ్రద్ధలతో పూజించారు. ఈ కార్యక్రమంలో శివాలయ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ, వైశ్య సంఘం నాయకులు కొమురవెల్లి భాస్కర్, అల్లంకి అరుణ్, రవీందర్, అంజయ్య తో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రాజకీయ పార్టీల నాయకుల తో ఎంపీడీవో సమావేశం



**ముత్తారం ఆగస్టు 30(జనంసాక్షి)** రెండవ ఆర్డినరీ 2025 ఎన్నికలను పురస్కరించుకొని రాజకీయ పార్టీల నాయకులతో ఎన్నికల నియమవళి పై ముత్తారం ఎంపీడీవో ఏం సురేష్ సమావేశం నిర్వహించారు శనివారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు స్థానిక ఎన్నికలను పురస్కరించుకొని అన్ని గ్రామాలలో ఓటర్ జాబితాను ప్రదర్శించడం జరిగిందని ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలుపాలని అన్నారు కొత్తగా ఓటర్లు నమోదు కొరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి బిజెపి పార్టీ అధ్యక్షుడు మారం శ్రీనివాస్ రెడ్డి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాజ్ మహమ్మద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పి నిర్వహించకుండా మబ్బా పెట్టడమే కాకుండా గతంలో కూడా ఓటర్ సవరణ జాబితాను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అదే కాకుండా ఆర్డినరీ జాబితాలో భాగంగా నూతన ఓటు కలిగిన యువతీ యువకులను జాబితాలో చేర్చకుండా చర్యలు చేపట్టడం ప్రభుత్వ వైఖరిన లేక అధికారుల నిర్లక్ష్యమా అని అన్నారు. నేటి యువత రేపటి పౌరులన్న యువతను జాబితాలో చేర్చకపోవడంతో అనేకమంది యువత తమ ఓటు హక్కును కోల్పోతారని తెలిపారు.

## బిజెపి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

**కథలాపూర్,ఆగస్టు 30 (జనం సాక్షి)**కథలాపూర్ మండలంలోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం రోజున బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీ నరేంద్ర మోడీ తల్లిని అవహేళన చేసి మాట్లాడిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల్ శాఖ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దగ్ధం చేసి నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు మల్యాల మారుతి సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు మరియు మహేష్ శ్రీకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా కొరత తీర్చాలి

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



**మంథని, (జనంసాక్షి) :** యూరియా కోసం రైతులు నానా తంటాలు పడుతున్నారని వెంటనే యూరియా కొరత లేకుండా చూడాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. మంథనిలో రైతులతో కలిసి గణనాథుడి విగ్రహంతో ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యూరియా బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతుందని, కల్వచర్లలో అక్రమంగా తరలిస్తున్న వంద బస్తాలను పట్టుకున్నారని అన్నారు. గణపతి బప్పా మోరియా.. .కావాలయ్య యూరియా అనే నినాదంతో విఘ్నేశ్వర స్వామికి భజన చేసి యూరియా బాధలను తీర్చాలంటూ స్వామివారిని వేడుకున్నారు. చివరకు రైతులకు యూరియా బస్తాలు ఇస్తామంటూ చెప్పడంతో ఆందోళన విరమించారు.

# పదవీవిరమణ పొందుతున్న ఆంజనేయప్రసాద్‌కు సన్మానం



**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి రామగుండం ఏరియా-1 జీఎం కార్యాలయంలో విధులు నిర్వహించి శనివారం పదవి విరమణ పొందుతున్న ఎస్‌ఓటు జియం అంజనేయ్రపసాద్‌ను జీఎం సమావేశ మందిరంలో ఆర్‌జీ రీజియన్ జీఎం (క్వాలిటీ) బైద్య, వివిధ శాఖల ఉన్నతాధి అధికారులు పూలమాలలు ,శాలువా లతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు.ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ సందర్బంగా ఆర్జీ రీజియన్ జియం (క్వాలిటీ) బైద్య మాట్లాడుతూ అంజనేయప్రసాద్ యస్.ఓ.టు జియంగా, వివిధ పదవులు పొందారని, ఎంతో క్రమశిక్షణ, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారని, పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతి ఒక్కరూ పదవివిరమణ పొందుతారని, ఆయన శేషజీవితం సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, అష్టఐశ్వర్యాలతో ఉండాలని కోరారు. అనంతరం వివిధ డిపార్ట్‌మెంట్ల అధికారులు, కుటుంబ సభ్యులు వారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏజీఎం (సివిల్) నాగేశ్వర్‌రావు, సిఎంఓఐ ప్రతినిధి క్రాంతి,ఏఐటియుసి ప్రతినిది రాజు, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి,ఇతర అధికారులు సాయిప్రసాద్, చిలుక శ్రీనివాస్, రాందాస్, భీమా,ధనలక్ష్మిబాయి, మోహన్‌రావు,సీనియర్ పిఒ హనుమంతరావు, శ్రావణ్‌కుమార్, కర్ణ, తదితరులు పాల్గొన్నారు. హరిణి-సత్య నారాయణరావుకు సన్మానం..సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణరావు పదవివిరమణ పొందుతున్న సందర్భంగా ఆయన సతీమణి హరిణి-సత్యానారాయణరావును స్థానిక ఇల్లంద్ క్లబ్ బంగ్లాస్ ఏరియాలో లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు, ఆర్‌జీ-1 అధ్యక్షురాలు డి.అనిత లలిత్‌కుమార్ అధ్యక్షతన పూలమాలలు. .శాలువాలతో ఘనంగా సన్మానించి. .జ్ఞాపికను అందజేసి ఆమె చేసిన పనులను కొనియాడారు.ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు అనిత-లలిత్ కుమార్, వనజ-వెంకటయ్య, అలివేణి- సుధాకర్‌రావు, లక్ష్మి-నాగేశ్వరరావు,సునీత-రాజేశ్వర్‌రెడ్డి సోనాలి, జియం క్వాలిటీ బైద్య, నిర్మల-కిరణ్ రాజ్‌కుమార్ సియంఓ కార్పోరేట్, ఇతర లేడీస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొనారు.

# నగరంలో పారిశుద్ధ్య నిర్వహణపట్ల ప్రత్యేక శ్రద్ధ

- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- దోమల నియంత్రణకు రెగ్యులర్‌గా ఫాగింగ్ చేయాలి
- రామగుండం కార్పొరేషన్ పనితీరుపై అధికారులతో సమీక్ష
- రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, కలెక్టర్



**గోదావరిఖని, జనంసాక్షి :**నగరంలో పారిశుద్ధ్య నిర్వహణపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి,జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.శనివారం రామగుండం మున్సిపల్ కార్యాలయంలో కార్పొరేషన్ పనితీరుపై రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని అన్నారు.రోడ్లపై చెత్త ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, చెత్త సేకరణ సరైన షెడ్యూల్ ప్రకారం జరగాలని అన్నారు.దోమల నియంత్రణ కోసం ప్రతి రోజు రామగుండం నగరంలో ఫాగింగ్ తప్పనిసరిగా చేయా లని, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో ఎక్కువ సార్లు ఫాగింగ్ చేయాలని అన్నారు.నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.నగరంలో అవసరమైన చోట రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం రాజ్యలక్ష్మి కాలనీలోని హస్టల్స్‌ను, ఓల్డ్ పంప్‌హౌస్ రోడ్ ఏరియాలను పరిశీలించిన కలెక్టర్ వరదల వల్ల ఎటువంటి నష్టం జరగకుండా చూడాలని అన్నారు. అనంతరం కలెక్టర్ 5వ ఇంక్లయిన్‌కాలనీలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపి, ఫార్మసీ, పరిశీలించి ఫీవర్ కేసులకు శాంపిల్స్ రోజు ఎన్ని సేకరిస్తున్నారని, టీబీ సర్వే ఎలా జరుగుతుంది, తదితర వాటిపై ఆరా తీశారు.జ్వరంతో బాధపడే వారికి అవసరమైన సీజనల్ వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఈఈ మున్సిపల్ రామన్, టౌన్‌ప్లానింగ్ సూపర్వైజర్ నవీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ లిస్ట్ పై స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అఖిల పక్ష సమావేశం



**వీణవంక ఆగస్టు 30 (జనం సాక్షి)** వీణవంక మండల స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఓటర్ లిస్ట్ పై అన్ని పార్టీల అఖిలపక్షం మీటింగ్ నిర్వహించారు.ఎంపీడీవో శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామాల వార్డ్ ల వారీగా ఓటర్ జాబితా తయారు చేసిన వాటి లో కుటుంబ యూనిట్ గా తీసుకొని వార్డుల వారీగా చేసిన వాటికి రాజకీయ పార్టీ ల అభ్యంతరాలు తెలియజేయడం జరిగింది వాటిని గ్రామ పంచాయతీ కార్యదర్శిలు,గ్రామ కారోబార్లు తక్షణమే ప్రతి వార్డులో కుటుంబాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ఎంపీడీవో మెరుగు శ్రీధర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు ఎండీ సాహెబ్ హుస్సేన్,కర్ర భగవాన్ రెడ్డి,గెల్లు శ్రీనివాస్,మార్కెట్ డైరెక్టర్ సునీల్,గెల్లు శ్రీనివాస్,ఉయ్యాల నాగరాజు,బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు బత్తిని నరేష్,నాయకులు మోటం శ్రీనివాస్, దసారపు అశోక్,బిఆర్ఎస్ పార్టీ నుండి ఒరెం భానుచందర్,తాళ్లపల్లి మహేష్,రెడ్డి రాజుల బిక్షపతి, రాయిశెట్టి సంపత్,సీఐటీయూ పార్టీ నుండి పిల్లి రవి యాదవ్ తోపాటు తదితరులు పాలుగోన్నారు.

# ఆలుమగలు చెరువు నింపడానికి కాల్వ పనులు ప్రారంభం

## కాల్వ పనులు ప్రారంభించిన.. బిఆర్ఎస్ నాయకులు



**గంభీరావుపేట ఆగస్టు 30 (జనం సాక్షి):**గంభీరావుపేట మండల కేంద్రంలోని ముస్తఫా నగర్ గ్రామంలోని నమాజ్ చెరువు దగ్గర శనివారం రోజు బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి ఆధ్వర్యంలో ఆలుమగలు చెరువు నింపడానికి కాల్వ పనులు ప్రారంభించారు, వారు మాట్లాడుతూ, ఆలుమగలు చెరువు కింద ఉన్నటువంటి దాదాపు 1000 ఎకరాలు పంట పండాలంటే చెరువు నిండాలని, కానీ అకాల వర్షాలు కురిసిన చెరువు మాత్రం నిండలేని పరిస్థితిలో ఉందని రైతులు చాలాసార్లు చెప్పారని, దానికి స్పందించిన కేటీఆర్, రవీందర్రావ్ సొంత నిధులతో, రైతులకు చెరువు నింపడానికి వెంటనే పనులు హిటాచి ద్వారా పనులు ప్రారంభించాలని, తెలుపగానే వెంటనే పనులు ప్రారంభించామని, దీనివల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో వెంకటస్వామి తో పాటు, టౌన్ అధ్యక్షుడు వెంకట యాదవ్, కమలాకర్ రెడ్డి, పిట్ల శ్రీమతి, బండ రమేష్, ఎగదండి స్వామి, రాజు, సీనియర్ నాయకులు రైతులు పాల్గొన్నారు

# ఉద్యోగ విరమణ పొందిన పరిమళాదేవికి ఘన సన్మానం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం రొంపి కుంట ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ.. రిటైర్మెంట్ అయిన పరిమళదేవి ని శనివారం రొంపికుంట మాజీ సర్పంచ్ కుందారపు బాపు చిత్రపటాన్ని అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. 30 సం..రాలకు పైగా ఉపాధ్యాయురాలుగా విశేష సేవలందించి, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా సహ ఉపాధ్యాయుల మన్ననలు పొంది, ఎందరో విద్యార్థిని, విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలిచారని కొనియాడారు. పరిమళ దేవి ఉద్యోగ విరమణ అనంతరం విశ్రాంత జీవితం సంతోషాలతో ఆయురారోగ్యాలతో గడపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కటకం రవీందర్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ గుమ్మడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 7న కాంట్రాక్టు కార్మికుల సదస్సును విజయవంతం చేయండి



యైటింక్లయిన్ కాలని ఆగస్టు 30 (జనంసాక్షి) : కాంట్రాక్టు కార్మికుల సదస్సును విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. అశోక్ పిలుపునిచ్చారు. శనివారం జోన్-4 పరిధిలో కాంట్రాక్టు సదస్సు పోస్టరును ఆవిష్కరించి మాట్లాడారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ స్కీం కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హక్కులు, సౌకర్యాలు, ఉద్యోగ భద్రత, ఇతర పరిశ్రమలలాగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు పండుగ సెలవులు లీవులు అలవెన్స్‌లు అమలు చేయాలన్నారు. అలాగే సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు 2013 నుండి ఇవ్వాల్సిన హైపవర్ కమిటీ వేతనాలను వెంటనే అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు సమాన పనికి సమాన వేతనం వెంటనే అమలు చేయాలన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 7న హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు సదస్సును సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో నాయకులు ఇరుగురాల గట్టయ్య, గుడిసెల రాయమల్లు, ఈ పోచం, శంకరమ్మ, సుగుణ, విజయలక్ష్మి, జి. కమల, ఈశ్వరమ్మ, విజయ, రవి, కలమ్మ, ఉమ పాల్గొన్నారు.

## సుందిల్ల గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం




**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 30 (జనంసాక్షి) :** రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం శనివారం ఘనంగా జరిగింది. మండల రెవెన్యూ వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సుమన్ హాజరై మాట్లాడుతూ ఆర్థిక అసమానతలు, అంటరానితనం, గూర్చి వివరించారు. ఎస్సై మధుకర్ మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థులు గుట్కా, గంజాయి, చిన్నపిల్లలను సెల్‌ఫోన్స్‌కి దూరంగా ఉంచాలని ప్రజలకు సూచించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు బూడిద సమ్మయ్య మాట్లాడుతూ ముఖ్యంగా దళితులు చదువుతో చైతన్యం కావాలని అంటరాని తనం రూపుమాపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవిశంకర్, జూనియర్ అసిస్టెంట్ యశ్వంత్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు మేకల సురేష్, రామగిరి రమేష్, కాశిపేట సంతోష్, మాజీ సర్పంచ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలి



యైటింక్లయిన్ కాలని ఆగస్టు 30 (జనంసాక్షి) : ఉద్యోగ విరమణ అనంతరం శేషజీవితం అష్టఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని ఏరియా ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు ఆకాంక్షించారు. శనివారం ఆర్జీ-2 ఏరియా జీఎం కార్యాలయంలోని రక్షణ విభాగంలో డిప్యూటీ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించిన జమిలోద్దీన్ ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా జీఎం కార్యాలయం నందు వీడ్కోలు కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఉద్యోగ విరమణ పొందిన జమిలోద్దీన్‌ని శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేసి మాట్లాడారు. సింగరేణిలో వివిధ హోదాలలో 37సం.రాలు విధులు నిర్వహించి అందరి మన్ననలను పొంది సంస్థకు సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందడం గొప్ప విషయమన్నారు. ఆయన ఉద్యోగ విరమణ అనంతరం శేషజీవితం అష్టఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, డీజీఎం (సివి ల్) ధనుంజయ, డీజీఎం (ఐఈడీ) మురళీకృష్ణ, డిప్యూటీ మేనేజర్ (క్వాలిటీ) సుభాష్, ఫైనాన్స్ మేనేజర్ తిరుపతి రెడ్డి, డివైపిఎంలు వేణుగోపాల్, వంశీధర్, ప్రోగ్రామర్ అశ్వినీ, జీఎం ఆఫీసు పిట్ సెక్రెటరీ మహేందర్,జీఎంఆఫీస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరామర్శలు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం గోపాల్ పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాసరి చంద్రమౌళి ఇటీవల అనారోగ్యంతో చనిపోగా వారి కుటుంబ సభ్యులను, రౌతు నారాయణ ఇటీవలే చనిపోగా వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర ఐటీ. పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## బిజెపి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

**కథలాపూర్,ఆగస్టు 30 (జనం సాక్షి)**కథలాపూర్ మండలంలోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం రోజున బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీ నరేంద్ర మోడీ తల్లిని అవహేళన చేసి మాట్లాడిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల్ శాఖ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దగ్ధం చేసి నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు మల్యాల మారుతి సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు శ్రీకర్‌గౌడ్ పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎంప్లాయిస్ జేఏసీ



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 30 (జనం సాక్షి) :**నిజామాబాద్ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డిని ఐడీఓసీ కార్యాలయ ఛాంబర్ లో ఎంప్లాయిస్ జేఏసీ నిజామాబాద్ జిల్లా పక్షాన మర్యాదపూర్వకంగా కలిసి, ఉద్యోగుల సమస్యలపై ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర కమిటీ విడుదల చేసిన కార్యాచరణకు అనుగుణంగా సెప్టెంబర్ 1వ తేదీ నుండి జిల్లా కేంద్రంలో నిర్వహించే ఉద్యమ కార్యచరణ మరియు నిరసన కార్యక్రమాల వివరాలను తెలియజేసి, వినతిపత్రం అందజేశారు. ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, కో చైర్మన్లు ఎల్.రమణ రెడ్డి, ధర్మేందర్, వైస్ చైర్మన్లు నేతికుంట శేఖర్, ప్రశాంత్, రమణాచారి, జమీల్ ఉల్లా, ఫైనాన్స్ సెక్రటరీ జాకీర్ హుస్సేన్, కార్యవర్గ సభ్యులు చిట్టి నారాయణరెడ్డి, పోల శ్రీనివాస్, జాఫర్ హుస్సేన్, మాణిక్యం, మంగమ్మ, శ్రీవేణి,గీతారెడ్డి,సునీల్,స్వామి,శ్రీనివాస్,రమేష్ తదితరులు హాజరయ్యారు.

## చందాలతో అంత్యక్రియలు

**ముస్తాబాద్ ఆగస్టు 30 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామానికి చెందిన దాదాగారి రమేష్ 49, గత రెండు సంవత్సరాల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందినట్లు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మామిండ్ల శ్రీకాంత్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదా గారి రమేష్ కు ముగ్గురు ఆడపిల్లలు, ఒక కొడుకు, ఆ కుటుంబంలో ముగ్గురు అనారోగ్యంతో బాధపడుతున్నారు, కుటుంబానికి పెద్దదిక్కు కొడుకు రమేష్ పక్షవాతంతో బాధపడుతూ మృతి చెందాడు, అంత్యక్రియలు నిర్వహించడానికి ఇంటిలో చెల్లి గవ్వ లేకపోవడంతో గ్రామస్తులు స్నేహితులు డబ్బులు పోగు చేసి అంత్యక్రియలు నిర్వహించినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిండ్ల శ్రీకాంత్ తెలిపారు,



## అధిక వర్షాల వల్ల దెబ్బ తిన్న ఇండ్లను సాయంత్రం లోగా పూర్తి చేయాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 (జనం సాక్షి)**అధిక వర్షాలతో దెబ్బతిన్న ఇండ్ల గుర్తింపు శనివారం సాయంత్రం లోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ తాడ్వాయి మండల కేంద్రంలో అధిక వర్షాలతో దెబ్బతిన్న ఇంటిని పరిశీలించి తక్షణ సాయంగా ఇంటి యజమానులకు నష్టపరిహారంగా 5000 రూపాయలను అందించాలని తాసిల్దార్ ను ఆదేశించారు. అలాగే గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరుసగా కురిసిన అధిక వర్షాలతో దెబ్బతిన్న మరియు కూలిపోయిన ఇళ్లకు ప్రభుత్వం నష్టపరిహారం ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తుందని అన్నారు. మండలంలో అన్ని గ్రామాలను పరిశీలించి దెబ్బ తిన్న ఇండ్ల వివరాలను శనివారం సాయంత్రం లోగా అందించాలని తాసిల్దార్ ను ఆదేశించారు. వర్షాలు కురిసిన అనంతరం వ్యాధులు ప్రబలకుండా పరిశుద్ధ కార్యక్రమాలను పగడ్బందీగా నిర్వహించాలని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని, నీరు నిలవ ఉన్నచోట ఆయిల్ బాల్స్ ను వేయాలని, మిషన్ భగీరథ త్రాగునీరు సరఫరా లో ఇబ్బంది కలగకుండా చూడాలని, మండలంలో దెబ్బతిన్న పంచాయతీరాజ్ మరియు ఆర్ అండ్ బి రహదారుల వివరాలను సేకరించి మరమ్మత్తు పనులు చేయాలని, విద్యుత్ సరఫరా లో సమస్య రాకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ అధికారుల తనిఖీలు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో విజిలెన్స్ అండ్ ఇన్ఫోర్స్మెంట్, కరీంనగర్ ఆధ్వర్యంలో శనివారం ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఇట్టి తనిఖీల యందు స్టాక్ రిజిస్టర్స్, భౌతికంగా నిల్వ ఉన్న బస్తాల సంఖ్య, ఈ - పాస్ మెషిన్ అమ్మకాలను పరిశీలించారు. ఇట్టి తనిఖీలలో ఉద్దేశపూర్వకంగా కృత్రిమ కొరత సృష్టించిన బ్లాక్ మార్కెటింగ్ నిర్వహించిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ వరుణ్ ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ వరుణ్ ప్రసాద్ , మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, ఏఈఓ శ్రీకాంత్ , హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుల్ అశోక్ పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి హ్యాండ్ రైటింగ్ పోటీలకు ఎంపికైన జెడ్ పిహెచ్ఎస్ కోరపల్లి విద్యార్థి



**జమ్మికుంట, ఆగస్టు 30 (జనం సాక్షి):** బోధన ప్రోగ్రాంలో భాగంగా బుధవారం రోజున కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించగా ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్ అసోసియేషన్ భాగస్వామ్యంతో పాఠశాల స్థాయి, మండల స్థాయి, జిల్లాస్థాయి లో హ్యాండ్ రైటింగ్ కాంపిటీషన్స్ పోటీలను నిర్వహించారు. అందులో భాగంగా జమ్మికుంట మండల స్థాయిలో జరిగిన హ్యాండ్ రైటింగ్ కాంపిటీషన్ పోటీలో జెడ్ పి హెచ్ ఎస్ కోరపల్లి పాఠశాల నుండి 9వ తరగతి చదువుతున్న వంగ శ్రీమాన్ జిల్లా స్థాయిలో జరిగే హ్యాండ్ రైటింగ్ కాంపిటీషన్స్ కి సెలెక్ట్ అయ్యాడు. జిల్లాస్థాయి కాంపిటీషన్స్ కు సెలెక్ట్ అయిన వంగ శ్రీమాన్ ను కోరపెల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులుకె.శ్రీనివాసరెడ్డి,,విద్యార్థులుపలువురు అభినందించారు.

## జి ఆర్ కాలనీలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సహాయ కార్యక్రమాలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిది ఆగస్టు 30 (జనం సాక్షి)**ఎడతెరిపి లేకుండా వర్షాల కారణంగా కామారెడ్డి లోని జి ఆర్ కాలనీ, హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఇళ్లన్నీ బురదమయం కావడం వలన శనివారం రోటరీ క్లబ్ అలాగే వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇళ్లను శుభ్రపరచడంలో వారికి ఉదయం నుండి మధ్యాహ్నం వరకు సహాయం చేయడం జరిగింది. ప్రతి ఇంటికి వెళ్లి శుభ్రపరుస్తూ వారికి అండగా ఉన్నామని చెప్పి , భరోసా ఇస్తూ అలాగే మధ్యాహ్నం అక్కడున్న వారందరికీ భోజన వసతి కల్పించడం జరిగింది. ఇందుకు కామారెడ్డి కలెక్టర్ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ విపత్కర సమయంలో రోటరీ క్లబ్ ముందుంటుందని తెలియజేస్తూ కామారెడ్డి లో ఇప్పటివరకు ఇలా జరగలేదని తెలియజేస్తూ ప్రతి ఒక్కరికి ధైర్యాన్ని అందిస్తూ ముందుకెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ , ఆర్ కె విద్యా సంస్థల ప్రతినిధులు ,వివిధ సంస్థలు మరియు రోటరీ అధ్యక్షులు శంకర్, సెక్రటరీ సబ్బని కృష్ణ హరి ట్రెజరర్ వెంకట రమణ,రోటరీ మెంబర్స్ రాజనర్సింహారెడ ,సుధాకర్, బాలకిషన్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు ,నవీన్ కుమార్, గిరిగంటి లక్ష్మీనారాయణ,ఆర్మీ కోచ్ రాజేష్ వాలంటీర్స్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలలో పేకాట ఆడొద్దు



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 30 (జనం సాక్షి)** :బీర్కూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో గణేష్ మండపాలలో యువకులు పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవని బీర్కూర్ ఎస్ ఐ పోరెడ్డి రాజశేఖర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం ఉదయం 1 గంటలకు బీర్కూర్ మండల కేంద్రంలోని కాలబజార్ గల్లీలో గల ఒక ఇంట్లో పేకాట ఆడుతున్నట్లు తమకు సమాచారం అందిందని, దీంతో పేకాట స్థావరంపై దాడి చేసి ఆరుగురు పేకాట ఆడుతున్న పేకాటరాయుళ్లను పట్టుకొని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. అదేవిదంగా వారి వద్ద నుండి 3 వేల 80 రూపాయలు మరియు 6 సెల్ ఫోన్లను జప్తు చేశామని ఆయన తెలిపారు. అంతేకాకుండా వారిపై కేసు కూడా నమోదు చేసినట్లు ఎస్ ఐ పేర్కొన్నారు. అలాగే బీర్కూర్ మండల కేంద్రంలో గానీ, మండలంలోని ఆయా గ్రామాలలో గానీ, శివారు ప్రాంతాల్లో గానీ పేకాట ఆడుతున్నట్లు కనబడినా, తెలిసినా తమ సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. ఒకవేళ పేకాట ఆడుతూ పట్టుబడితే ఊరుకోబోమని ఎస్ ఐ తెలియజేశారు.

## గంబూషియా చేప పిల్లల్ని వదలండి

### నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి

### చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 30 (జనం సాక్షి)** :జిల్లాలో నిల్వ నీరు, మురుగు నీరు, తదితర ప్రాంతాల్లో గంబూషియా చేప పిల్లలను వదలాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సారెస్పీ ప్రాజెక్టుకు ఆనుకుని దిగువన గల పోచంపాడ్ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని కలెక్టర్ శనివారం పరిశీలించారు. ఈ కేంద్రంలో చేప పిల్లల ఉత్పత్తి కోసం చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. గంబూషియా చేప పిల్లలను పెంచుతున్న ఫిష్ పాండ్స్ ను సందర్శించారు. గంబూషియా చేప పిల్లలను పెద్ద సంఖ్యలో పెంచాలని, దోమలు వృద్ధి చెందకుండా మురుగు నీటి కాల్వలు, నిలువ నీటి గుంతలలో ఈ చేప పిల్లలను వదలాలని కలెక్టర్ సూచించారు. ముందుగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అన్ని వార్డులలో మురుగు కాలువలలో గంబూషియా చేప పిల్లలను వదలాలని అనంతరం బోధన్, భీమ్ గల్ మున్సిపాలిటీలలో కూడా వదిలేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాగా, పూర్తి లక్ష్యం మేరకు నాణ్యమైన చేప పిల్లల ఉత్పత్తి జరిగేలా చూడాలని, ఉత్పత్తి కేంద్రంలో పైప్ లైన్ లు, ఇతర మరమ్మత్తు పనులు వెంటనే చేయించాలని జిల్లా మత్స్య శాఖ అధికారి ఆంజనేయ ప్రసాద్ కు కలెక్టర్ సూచించారు.

## గంగమ్మకు మొక్కు తీర్చుకున్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్



**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 30 జనం సాక్షి**...ఎల్లారెడ్డి నియోజకవర్గంలో మేఘ విస్ఫోటనం వలన గత కొన్ని రోజులుగా కురిసిన భారీ వర్షాలతో వాగులు,వంకలు పొంగి,చెరువులు తెగి వచ్చిన వరద బీభత్సం సృష్టించింది.ఈ భారీ వరద ఉగ్రరూపం దాల్చి నియోజకవర్గంలోని 103 సంవత్సరాల చరిత్ర గల పోచారం ప్రాజెక్టు చేరింది.ప్రాజెక్ట్ నిండు కుండల మారి వరద నీరు ప్రాజెక్ట్ పై నుండి పొంగి ప్రవహించడం వల్ల అలుగు వద్ద తీవ్ర నష్టం వాటిల్లింది.పోచారం ప్రాజెక్టు వరద వల్ల ఎలాంటి నష్టం జరగకుండా రక్షించాలని పోచారం ప్రాజెక్టు వద్ద ఉన్న గంగమ్మ తల్లికి మొక్కలు మొక్కిన మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ మాట్లాడుతూ గంగమ్మ తల్లి దయవల్లే ప్రాజెక్ట్ సురక్షితంగా ఉందన్నారు.పోచారం ప్రాజెక్టును సురక్షకతంగా కాపాడినందుకు గంగమ్మకు కొబ్బరికాయ కట్టి మొక్కు తీర్చుకున్నానన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంను నమ్ముకుంటే ప్రజలనే కాదు అన్నిటినీ ముంచేస్తారని అన్నారనీ మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల సిద్దయ్య,మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి, నాయకులు మోత శ్రీనివాస్, పుప్పాల నారాయణ,దుర్గా రెడ్డి,పరిశోధన్ రెడ్డి,వంశీకృష్ణ గౌడ్, కాంతారెడ్డి,మల్లారెడ్డి,విజయ్ కుమార్,శ్రీనివాస్ గౌడ్,రాజి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీల ప్రతినిధులతో మండల స్థాయిలో సమావేశం



**ఆర్మూర్,ఆగస్టు30(జనంసాక్షి):**ఆర్మూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలకు అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులతో ఎంపీడీవో శివాజీ అధ్యక్షతన మండల స్థాయిలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 14 గ్రామ పంచాయతీల వార్డుల వారిగా ఓటర్ల జాబితా,142 పోలింగ్ కేంద్రాలపై అవగాహన కల్పిస్తూ,పూర్తి వివరాలను అందజేశారు .ఇట్టి జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలన్నారు. వివిధ పార్టీల ప్రతినిధుల నుండి ఎలాంటి అభ్యంతరాలు లేకపోవడంతో సమావేశాన్ని సజావుగా ముగించారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పూజ నరేందర్, నాయకులు ఈ గంగాధర్, సుంకరి రవి, అమ్ ఆద్మీ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి సయ్యద్ అవేజ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ రజాక్, ఎంఐఎం పార్టీ నాయకులు జహీర్ అలీ, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు వినోద్, వివిధ పార్టీల నాయకులు, మండల పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

## రవాణా సౌకర్యార్థం ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడండి

**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 30 జనం సాక్షి**...భారీ వర్షాలతో అతులకుతులమైన నాగిరెడ్డిపేట మండలంను దెబ్బతిన్న పోచారం ప్రాజెకుటను,రోడ్డును జహీరాబాద్ పార్లమెంట్ మాజీ ఎంపీ బీబీ పటేల్ శనివారం సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ బీబీ పటేల్ మాట్లాడుతూ..రవాణా సౌకర్యార్థం ప్రజలకు ఇబ్బంది కలగకుండా రోడ్డు పనులను వేగవంతం చేయాలని అధికారులకు తెలియజేశారు.అలాగే పంట నష్టపోయిన రైతుల గురించి కేంద్ర ప్రభుత్వంతో దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని రైతులకు హామీ ఇచ్చారు.అనంతరం మండల బిజెపి మాజీ అధ్యక్షులు సత్యబోయిన శ్రీకాంత్ అన్నగారైన పోచయ్య ఇటీవల మరణించినందున వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు శ్రీనివాస్,నాయకులు రాజమోహన్ రెడ్డి,శ్రీకాంత్, హనుమాన్లు, కిషన్,భాస్కర్, ఈశ్వర్ గౌడ్,గోపాల్,గోపాల్ గౌడ్,దేవీ సింగ్ ,నరేందర్ రెడ్డి, రాజిరెడ్డి,వెంకటరామిరెడ్డి, కృష్ణ,అంజయ్య, రాజా గౌడ్, రాజు,మల్లేష్,విజయ్ గౌడ్, సిద్ధిరాములు,నారాయణ, రాములు,యాదయ్య, రెడ్డి,బాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.





## ఉద్యోగి జీవితంలో పదవి విరమణ తప్పదు: సబ్ కలెక్టర్

పెద్ద కొడప్గల్ ఆగస్టు 30 (జనంసాక్షి): ప్రతి ఉద్యోగి జీవితంలో పదవి విరమణ తప్పదని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి తెలిపారు. శనివారం పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన తహసిల్దార్ దశరథ్ పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సబ్ కలెక్టర్ కిరణ్మయి హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసిల్దార్ దశరథ్ ను సన్మానించారు. కార్యాలయ సిబ్బంది మాట్లాడుతూ.. తహసిల్దార్ దశరథ్ సేవలు మరువలేనివని, అందరితో ఆప్యాయతగా, అన్యోన్యంగా ఉండేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సౌదాగర్ గంగారం, మాజీ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, వివిధ పార్టీల పదాధికారులు, నాయకులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఓటరు లిస్టులో తప్పులు సవరించాలి

మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలోని ఓటర్ లిస్టులో తప్పులు సవరించుట, డబుల్ పేర్లు తొలగించుట, కొత్త ఓటర్లను నమోదు చేయుట గురించి శనివారం నాగపల్లి మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రాన్ని సమర్పించారు. నాగేపల్లి గ్రామంలో ప్రస్తుత ఓటర్ లిస్టు ప్రకారం 2089 మంది ఓటర్లు నమోదై ఉన్నారు. మరణించిన వ్యక్తులు ※-※ 37 మంది పేర్లు ఇంకా ఓటర్ లిస్టులో ఉన్నాయి. డబుల్ ఎంట్రీలు (ఒకే వ్యక్తి పేరు రెండు సార్లు నమోదు అయిన వారు)3 మంది ఉన్నారు. మా గ్రామానికి ఆనుకుని ఉన్న ఇతర గ్రామాల వారిని పొరపాటున మా లిస్టులో నమోదు చేయబడ్డారు 35 మంది, 18 సంవత్సరాలు పైబడిన కొత్తగా అర్హత పొందిన వారు, ఇంకా ఓటర్ లిస్టులో నమోదు కాని వారు 30 మంది ఉన్నారు. పై లోపాలను సరిదిద్దుతూ.. మరణించిన వారి పేర్లు తొలగించవలసిందిగా, డబుల్ ఎంట్రీలను రద్దు చేయవలసిందిగా, ఇతర గ్రామాలకు చెందిన వారి పేర్లు తొలగించవలసిందిగా, కొత్తగా అర్హత పొందిన వారి పేర్లు నమోదు చేయవలసిందిగా వినతి పత్రంలో కోరారు.

## ఉద్యోగ విరమణ



**ముస్తాబాద్ ఆగస్టు 30 (జనం సాక్షి):** ముస్తాబాద్ మండ´లం నామాపూర్ నిరుపేద కుటుంబం నుండి కష్టపడి చది వి ఉపాధ్యాయుని వృత్తిలో 30 సంవత్సరాలు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులకే గురువు పుట్నాల రాములు ఉద్యోగ విరమణ అభినందన సన్మాన దినోత్సవం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నిమ్మల రాజిరెడ్డి, ఏం రాధాకృష్ణన్ రావు, ప్రధానోపాధ్యాయులు, పుట్టినరోజు కుటుంబ సభ్యులు విద్యా కమిటీ చైర్మన్ ,ఉపాధ్యాయులు విద్యార్థులు ,ఘనంగా సన్మానించారు

# చిన్న-సన్నకారు రైతులకు యూరియా అందేలా పటిష్ట కార్యాచరణ

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం ప్రాంతం పరిధిలోని చిన్న-సన్న కారు రైతులందరికీ అవసరమైన మేర యూరియా అందు బాటులో ఉండేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.శనివారం రామగుండం మున్సిపల్ కార్యాలయంలో యూరియా లభ్యత, పంపిణీపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రామగుండం, అంతర్గాం, పాలకుర్తి మండలాల వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రామగుండం ప్రాంతంలో గత సంవత్సరం కంటే ప్రస్తుతం అధికంగా యూరియా సరఫరా చేసినప్పటికీ రైతుల వద్ద కొరత ఉండటానికి గల కారణాలు పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి గ్రామం పరిధిలో చిన్న సన్నకారు రైతులందరికీ యూరియా తప్పనిసరిగా అందేలా వ్యవసాయ అధికారులు పట్టిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. జిల్లాలోని పెద్ద రైతులు యూరియా కు ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడాలని కలెక్టర్ సూచించారు.రైతుల అవసరాల మేరకు యూరియా అందుబాటులో ఉందని, రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదిస్తూ జిల్లాకు అవసరమైన యూరియాను ఎప్పటికప్పుడు స్టాక్ తెప్పిస్తున్నామని, రైతులు ఎవరు అనవసర ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.రైతులు యూరియా స్టాక్ పెట్టుకోకుండా ప్రస్తుత అవసరం మేరకు మాత్రమే కొనుగోలు చేయాలని, ముందుగా స్టాక్ పెట్టుకోవడం వల్ల యూరియా లోని శక్తి తగ్గిపోయి పంట దిగుబడి తగ్గుతుందని అన్నారు.ఈ సమావేశంలో మండలాల వ్యవసాయ అధికారులు బండి ప్రమోద్‌కుమార్, కల్వల సతీష్, కొప్పుల ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో అన్నదానం



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ, మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ సీపీ స్వ యంగా గోదావరిఖనిలోని ఎం డీహెచ్‌డబ్ల్యుఎస్ (మంథని డివిజన్ హ్యాండ్ క్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ) బాలల సంరక్షణ ఆశ్రమ పిల్లలకు భోజనం వడ్డించారు .పిల్లలతో కలిసి అధికారులు భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి ఎం .రమేష్, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, ఏఓ శ్రీనివాస్, వివిధ విభాగాల ఇన్‌స్పెక్టర్‌లు, ఆర్ఐలు శేఖర్, మల్లేశం, ఆర్ఎస్ఐలు, స్పెషల్ పార్టీ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది, సీపీఓ పాల్గొన్నారు.

# పోలీసులను పరిగెత్తించిన బిజెపి నాయకులు



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 30, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేయడానికి బిజెపి నాయకులు శనివారం ప్రయత్నిస్తుండగా ఎస్ఐ కె. రాహుల్ రెడ్డి తమ పోలీస్ సిబ్బందితో అడ్డుకుంటుండగా బిజెపి నాయకులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ తీసుకొని పోలీసులను పాత బస్‌స్టాండ్ నుండి సాయి బాబా దేవాలయ కమాన్ వరకు పరిగెత్తించారు. పోలీసులు వారిని పట్టుకోవడానికి ఎంత ప్రయత్నించిన దిష్టిబొమ్మను ఒకరి నుండి ఒకరికి తరలిస్తు పోలీసులకు చిక్కకుండా దిష్టిబొమ్మను దహనం చేశారు. పోలీసులు, బిజెపి నాయకులు పరుగెత్తుతుంటే వ్యాపా రాస్థులు, ప్రజలు చూసి ఏమి జరిగిందోనని భయాందో ళనకు గురయ్యారు. బీహార్ ఓటర్ యాత్ర సభలో రాహుల్ గాంధీ సమక్షంలో ప్రధానమంత్రి మోడీ తల్లిని ఓ వ్యక్తి దూషించారనే నేపంతో బిజెపి నాయకులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి దాసరి గణేష్, జిల్లా కన్సలిల్ సభ్యులు చందుపట్ల లక్ష్మారెడ్డి, బిజెవైఎమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మానుక కుమార్ యాదవ్, ఎస్‌సి మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు ఉడుగుల దయగిరి, మాలోతు కిరాణ్ నాయక్, మారవేని రంజిత్ కుమార్, వంగల రాజు యాదవ్, రవీందర్ నాయక్, బుర్క వేణు, వంగల శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

# వర్షాలకు కూలిన ఇండ్లకు నష్టపరిహారం ఇవ్వాలి

## మాజీ జడ్పిటిసి చీటి లక్ష్మణరావు



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 30, (జనంసాక్షి) :** గత ఏడాదితో పాటుగా ఈ ఏడాది కూడా ఎల్లారె డ్డిపేట మండలంలో కురిసిన భారీ వర్షాలకు ఇండ్లు కూలిపోయి వారికి నష్టపరిహారం చెల్లించాలి మాజీ జడ్పిటిసి చీటి లక్ష్మణరావు శనివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు గ్రామీణ ప్రజలు వర్షాలకు ఇండ్లు కూలిపోయి ఎదురుచూస్తున్న ఇంతవరకు ప్రభుత్వం నుండి బాధితులకు ఒక్క రూపాయి కూడా సష్టపరిహారం అందలేదని మాజీ జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇండ్లు కూలిపోయిన బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి యేటా ఇండ్లు కూలిపోయిన వారికి సష్టపరిహారం ఇచ్చిందని గుర్తు చేశారు. మండల రెవిన్యూ అధికారులు ఇప్పటి వరకు ఏ గ్రామాల్లో తిరిగారో ఎక్కడ ఎక్కువ నష్టం జరిగిందో ప్రజలకు, రాజకీయ నాయకులకు తెలియడం లేదని అన్నారు. వెంటనే రెవెన్యూ అధికారులు బాధితుల జాబితాను సిద్దం చేసి పంపించి ప్రభుత్వం ఇండ్లు కోల్పోయిన వారికి నష్టపరిహారం అందెల చూడలని చీటి లక్ష్మణ్‌రావు డిమాండ్ చేశారు.

# ఓటర్ జాబితా పై నాయకులతో ఎంపిడివో సమావేశం



ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 30, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండలం పంచాయితీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ స్టేషన్స్, ఓటర్ జాబితాపై శనివారం వివిధ పార్టీల అధ్యక్షులతో మండల అభివృద్ధి అధికారి సత్తయ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి డివో సత్తయ్య నాయకులతో మాట్లా డుతూ అన్ని గ్రామాలలో పంచాయితీ కార్యలయం ముందు గురువారం రోజున ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఓటర్ జాబితాలో సవరణల కోసం ఈ నెల 29,30వ తేదీలలో ఓటర్లు తమ గ్రామపంచాయితీలలో కార్యదర్శులకు వినతి చేసుకుంటే సవరణలు, అభ్యంతరాలు సరిచేయడం జరుగుతుందని అందుకోసం పలు గ్రామాలలో ఓటర్లు సవరణ కోసం వినతులు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా ఏవైనా అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావలని ఎంపిడివో సత్తయ్య నాయకులను కోరారు.ఈ సమావేశం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వరుస కృష్ణహరి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు చెట్కూరి నారాయణ గౌడ్, బిజెపి మండల అధ్యక్షులు రేపాక రామచంద్రారెడ్డి, పాల్గొన్నారు.



# మెట్ పల్లిలో జాతీయ క్రిడ దినోత్సవ వేడుకలు

మెట్ పల్లి, ఆగస్టు 30,(జనం సాక్షి)జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మెట్ పల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో శనివారం మెట్ పల్లి సిఐ అనిల్ కుమార్,పాఠశాల ప్రదానోపాధ్యాయులు నారాయణ ,పిటి జ్ఞానేశ్వర్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులందరి సహకారంతో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థుల కబడ్డీ ఆట అందర్నీ ఆకట్టుకున్నది .రాష్ట్రస్థాయి లో వివిధ ఆటల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను వారి తల్లిదండ్రులను సత్కరించుకోవడం సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు ఆల్ రౌండర్ గంగాధర్ పాఠశాలకు వచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరు లయన్స్ క్లబ్ తరపున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు వ్యాయామ ఉపాధ్యాయులైన జ్ఞానేశ్వర్ ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో భాగంగా సిఐ విద్యార్థులను ఉద్దేశించి క్రీడలు మన జీవన నైపుణ్యాన్ని అభివృద్ధి పరుస్తాయని, క్రమశిక్షణను నేర్పుతాయని ,మన జీవన ఒరవడిని మార్చి ఉన్నత వ్యక్తులుగా తీర్చి దిద్దుతాయని, ప్రతి విద్యార్థి ఒక నైపుణ్యాన్ని పొందాలని, అది చిత్రలేఖనం, గానము ,నాట్యము, క్రీడల్లో ఏదో ఒక దానిని ఎంచుకొని నైపుణ్యం సాధించాలని చెప్పారు. క్రీడలు మానవ జీవితాన్ని ఎంతో ప్రభావితం చేస్తాయని ప్రతి ఓటమి నుండి గెలుపుకు మార్గం చూపిస్తుందని ఓటమి వల్ల కృంగిపోకూడదని విజయానికి పలు విధాల కృషి చేయడానికి కీడలే మనకు మార్గదర్శనం చేస్తాయని విజయం రాగానే పొంగిపోకుండా వినయంగా ఉండ డానికి కూడా ఈ క్రీడలే నేర్పుతాయని చెప్పారు. ఇప్పుడు ప్రభుత్వం వారు రెండు శాతం రిజర్వేషన్లు విద్యా ఉద్యోగాల్లో కల్పించడం విషయం. విద్యార్థులు సెల్ ఫోన్ తక్కువగా వాడడం వలన దానిలోని మంచి విషయాన్ని గ్రహించడం తగ్గుతుందన్నారు .ఈసందర్భంగా పలువురిని సన్మాణించారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణేశుడికి జై జై

## పర్యావరణం వైపు పని యూత్ కమిటీలు

హుజురాబాద్, ఆగస్టు 30 ( జనంసాక్షి) : ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తయారు చేసే విగ్రహాలు పర్యావరణానికి ఎంతగా నష్టం కలిగిస్తాయో తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు, పలు స్వచ్ఛంద సంస్థలు మట్టి గణపతిని పూజించాలని అవగాహన కల్పిస్తున్నాయి. అయితే ఇప్పటికీ చాలామంది ఆ దిశగా అడుగులు వేయడం లేదు. కానీ కొందరు యువత మాత్రం పర్యావరణ పరిరక్షణలో తాము సైతం అంటూ ముందుకు వస్తున్నారు. మట్టి గణపతిని కొలుస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. అందరూ ఆ దిశగా అడుగులు వేయాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ సారి హుజురాబాద్ పట్టణంలోని పాత టెలిఫోన్ ఎక్స్చేంజ్, కాకతీయ, వివేకానంద, సరస్వతి నగర్ కాలనీతో పాటు పలు కాలనీలలో ఆకర్షణీయంగా ఏర్పాటు చేసిన పలు మట్టి గణపయ్యల చిత్రాలు ఇలా...



# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీఓ



**ఇబ్రహీంపట్నం, ఆగస్ట్ 30,(జనం సాక్షి)** మండలం లో గోధూర్ గ్రామంలో ఎంపిడిఓ ఉపాధి హామీ పనులలో భాగంగా రోడ్డు కి ఇరువైపుల మొక్కలు నాటే పని నీ పరిశీలించారు. పిచ్చి మొక్కలు తొలగించి, చదును చేయాలని పంచాయతీ కార్యదర్శి కి, ఫీల్డ్ అసిస్టెంట్ కి తగు సూచనలు ఇచ్చారు.వారి వెంట టెక్నికల్ అసిస్టెంట్ వినోద్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ వంశీ ఉన్నారు.

## అన్యమతస్తులతో ఆలయ పనులు చేపిస్తున్న కాంట్రాక్టర్ ను తొలగించాలి



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 (జనంసాక్షి)** వేములవాడ శ్రీ భీమేశ్వర ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అన్యమతస్తులతో చేపిస్తున్న కాంట్రాక్టర్ను వెంటనే తొలగించాలని వేములవాడ పట్టణ బిజెపి ఆధ్వర్యంలో రాజన్న ఆలయ ఈవో కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ భీమేశ్వరాలయం అభివృద్ధిలో భాగంగా శనివారం అన్య మతస్తులు చెప్పులు వేసుకుని గుడి లోపల పనులు చేపిస్తున్న కాంట్రాక్టర్ ను తొలగించి వేరే కాంట్రాక్టర్ను నియమించి పనులు ప్రారంభించాలన్నారు. భీమేశ్వరాలయం మాదిరిగానే రాజన్న ఆలయం కూడ అభివృద్ధిలో భాగంగా భక్తుల దర్శనాలు నిలిపివేయకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి సభ్యులు పాల్గొన్నారు.

## వ్యాయమ,తెలుగు భాష ఉపాధ్యాయులకు సన్మానం రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో



**ఆర్మూర్,ఆగస్టు 30(జనంసాక్షి):**రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు జక్కుల రాధా కిషన్ అధ్యక్షతన ఎందరో క్రీడాకారులను తీర్చిదిద్దే వ్యాయామ ఉపాధ్యాయులకు,తెలుగు భాషా పండితులకు శాలువా,మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వవిఖ్యాత హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకోవడం మన అందరికి గర్వకారణమని అన్నారు. సెక్రటరీ ఖాందేశ్ సత్యం మాట్లాడుతూ గిడుగు వెంకట రామమూర్తి ఉపాధ్యాయులుగా,చరిత్ర పరిశోదకులుగా,విద్యా వేత్త గా పేరొందిన అయన జయంతి ని తెలుగు బాషా దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కోట నరేష్, చరణ్ రెడ్డి,సురేష్, వి. లక్ష్మీనారాయణ,వన్నెల్ దేవి రాము,పివిఆర్ శ్రీకాంత్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గణితం సైన్స్ ప్రతిభ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు బహుమతులు



**ముత్తారం ఆగస్టు 30(జనంసాక్షి)**ముత్తారంమండల స్థాయిలో జరిగిన గణితం,సైన్స్ టాలెంట్ టెస్టుల్లో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మండలంలోని అన్ని జిల్లా పరిషత్ కేజీబీవీ మోడల్ స్కూల్ నుండి యూపీ లెవెల్,సెకండరీ లెవెల్ విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్తారం లో నిర్వహించిన గణిత మరియు సైన్స్ టాలెంట్ పరీక్షలో పోటీలు నిర్వహించారు సెకండరీ లెవెల్లో పోతారం పాఠశాల విద్యార్థులు అభిలాష్ అజయ్ లక్కారం విద్యార్థి సాయి తేజ అడవి శ్రీరాంపూర్ పాఠశా విద్యార్థి కోమలత మోడల్ స్కూల్ విద్యార్థి వర్షిత్ యూపీ లెవెల్ నుండి పోతారం విద్యార్థులు అక్షిత్ ప్రావస్తి ఖమ్మం పల్లి విద్యార్థి మహంత్ అడవి శ్రీరాంపూర్ విద్యార్థి రాణా ప్రతాప్ మోడల్ స్కూల్ విద్యార్థి విజ్ఞాసాయి జిల్లాలో జరిగే కాంపిటీషన్ కు ఎంపికయ్యారు జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులను మండల విద్యాధికారి హరి ప్రసాద్ ఎంపీడీవో సురేష్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పద్మ బహుమతులను అందించి ప్రత్యేకంగా అభినందించారు

## పార్టీ నాయకులతో సమావేశం

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 30,(జనం సాక్షి )** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఓటర్ జాబితా పైన అన్ని పార్టీల నేతలతో ఎంపిడిఓ మహమ్మద్ సలీం సమావేశం నిర్వహించారు. ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్ ల గురించి నాయకులకు వివరించారు. ఈ కార్యక్రమం లో మండల స్పెషల్ ఆఫీసర్ నారాయణ , అన్ని పార్టీల నాయకులు,సీనియర్ సహాయకులు లక్ష్మయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## లింగంపేట్ బ్రిడ్జిని 12 ఫీట్ల వెడల్పుతో మూడు కోట్ల రూపాయలతో

### కొత్త బ్రిడ్జిని నిర్మించాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 (జనం సాక్షి)**పోల్కంపేట్ గ్రామంలో తెగినపెద్ద చెరువు కుంటలు మరమ్మత్తులు చేసి రైతులకు పంట నష్టం ఎకరానికి 20,000 చొప్పున చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్ అన్నారు. జిల్లాలోని శనివారం నాడు సిపిఎం పార్టీ జిల్లా బృందం లింగంపేట్ మండలంలోని లింగంపేట బ్రిడ్జిని చేరుకొని తెగిపోయిన బ్రిడ్జిని పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ పాత బ్రిడ్జికి ఐదు ఫీట్ల వెడల్పుతోని 100 సంవత్సరాల క్రితం నిర్మించిందని ఇప్పుడు తాత్కాలికంగా పనులు నడుస్తున్నప్పటికీ ప్రభుత్వం వెంటనే మూడు కోట్ల రూపాయలు చెల్లించి 12 ఫీట్ల వెడల్పుతో కొత్త బ్రిడ్జిని నిర్మించాలని డిమాండ్ చేశారు. ఇది ఇట్లానే కొనసాగిస్తే భవిష్యత్తు తరాల ప్రజలకు ఇబ్బంది అవుతుందని ఆయన అన్నారు. అనంతరం పోల్కంపేట గ్రామాన్ని సందర్శించి తెగిపోయిన పెద్ద చెరువు చిన్న చెరువులను పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడడం జరిగింది స్థానిక ఎమ్మార్వో ఎంపీడీవో లను గ్రామానికి పిలిచి జరిగిన నష్టాన్ని అంచనా వేసి పై అధికారులకు తెలియజేయాలని నిలదీయడం జరిగింది స్పందించిన ఎమ్మార్వో సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పాడం జరిగింది ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్ కొత్త నరసింహులు నాయకులు మోహన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన, కొత్త బాధ్యతలు స్వీకరించిన అధికారులకు టీజేఏసీ ఘన అభినందనలు



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 30 (జనంసాక్షి) :**పశుసంవర్ధక శాఖలో జాయింట్ డైరెక్టర్గా పదవీ విరమణ పొందిన డా. టీ సుధాకర్ , అలాగే డిపార్ట్మెంట్లో వివిధ హొదాలలో విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ పొందిన మహమ్మద్ యునెస్ , ధర్మరాజు లను టీజేఏసీ పక్షాన ఘనంగా అభినందించారు. అదేవిధంగా పశుసంవర్ధక శాఖలో డిప్యూటీ డైరెక్టర్ గా ఇన్చార్జ బాధ్యతలు స్వీకరించిన లింగారెడ్డి ని, స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్లో పదోన్నతి పొందిన జోయల్ ని టీజేఏసీ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పదవీ విరమణ పొందిన అధికారులు తమ సేవల ద్వారా శాఖలకు విశిష్ట గుర్తింపు తెచ్చారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన వారు అదే విధంగా కృషి చేసి శాఖ ప్రతిష్టను మరింత ఎత్తుకు తీసుకెళ్తారని ఆశిస్తున్నామని తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పదవిలో చేరిన రోజే తన పదవీ విరమణ రోజూ నిర్ణయమవుతుందని 30-35 సంవత్సరాలపాటు క్రమశిక్షణతో, అంకితభావంతో విధులు నిర్వర్తించి, ఎలాంటి క్రమశిక్షణా చర్యలు లేకుండా పదవి విరమణ పొందడం గర్వకారణమని శనివారం రోజు రిటైర్ అవుతున్న మా సహచరులు ప్రభుత్వ సేవలో చేసిన విశిష్ట సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని, ఇకపై ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందకర జీవితం గడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఆడిట్ డిప్యూటీ డైరెక్టర్ రాజ్ కుమార్, జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, జేఏసి కన్వీనర్ మడిపెల్లి కాళీచరణ్, గెజిటెడ్ అధికారుల సంఘం కార్యదర్శి అరవింద్ రెడ్డి, టీఎన్జీవోలు సంఘం జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, కేంద్ర సంఘ నాయకులు ప్రభాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, నాల్గవ తరగతి సంఘం అధ్యక్షుడు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్, నాయకులు గిరిధర్ రావు, కమలాకర్, హరిప్రియ విజయలక్ష్మి, అభిషేక్ రెడ్డి, పోచయ్య, రాజిరెడ్డి, అల్లె శ్రీనివాస్, వంశీ, తిలక్, రాజేశ్వరరావు, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## లింగన్నపేటలో బర్రెలు కోల్పోయిన పాడి రైతు కుటుంబం విలవిల



**గంభీరావుపేట ఆగస్టు 30 (జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన బాల ఎల్లయ్య వయస్సు ( 56) కులము (రాజక ) దంపతులు నిరుపేద కుటుంబానికి చెందిన వారమని, వారికి చేసుకోవడానికి వ్యవసాయ భూమి లేదని, ప్రభుత్వం అందించిన డబుల్ బెడ్ రూమ్ లో నివసించుకుంటూ జీవనోపాధికై చుట్టాల మార్గంలో అప్పుసప్పుచేసి మూడు పాడి గేదెలను కొనుక్కొని జీవనోపది సాగిద్దామని సిద్దిపేట అంగట్లో కొనుక్కొచ్చుకున్నామన్నారు. అందులో ఒక బర్రె పాలు ఇస్తుందన్నారు, రెండు బర్రెలు ఈనడానికి ఉన్నాయన్నారు. కానీ అకాల ఎగువ మానేరు నీటి ప్రవాహానికి మేతకు కట్టు మీద ఉన్నటువంటి బర్రెలు.. అట్టి ప్రవాహంలో ఒకటి కొట్టుకపోయిందని, మరొకటి నీటి ప్రవాహానికి గడ్డకు తీసుకురాలేనని, అది అక్కడే మరణించిందని, మూడవ బర్రెను మాత్రం గడ్డకు తీసుకు రాగలిగాను అని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి బర్రెలను మార్కెట్లో ఒక్కొక్కటిగా 130000/- ఒక లక్ష ముప్పై వేలు,120000/-లక్ష ఇరవై,85000/- ఎనభై ఐదు వేలు ధరలకు తీసుకువచ్చాను అన్నారు. కానీ ఈ ఎగువ మానేరు వరద ప్రవాహానికి కోల్పోవడం వల్ల అప్పుల పాలు అవుతున్నాను కాబట్టి ప్రభుత్వం నాకు జీవనోపాధికై ఆర్థిక సహాయం అందించి నా కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

కురుస్తుండడంతో ఎగువ ప్రాంతాల నుండి శనివారం మధ్యాహ్నం సమయానికి 4.90 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోందన్నారు. దీంతో 39 ఫ్లడ్ గేట్లతో పాటు వరద కాలువ, కాకతీయ, సరస్వతీ, లక్ష్మి మెయిన్ కెనాల్స్ ద్వారా దిగువకు 6 లక్షల క్యూసెక్కుల నీటిని వదులుతున్నామని కలెక్టర్ వివరించారు. వరద ఉద్ధృతి వల్ల రిజర్వాయర్ ఎగువ భాగంలోని కందకుర్తి, హున్సా, కొప్పర్గా, హంగర్గా తదితర గ్రామాలను వరద నీరు చుట్టుముట్టిన నేపథ్యంలో బ్యాక్ వాటర్ ను తగ్గించేందుకు ఎస్సారెస్పీ ద్వారా పెద్ద ఎత్తున 6 లక్షల క్యూసెక్కుల పైచిలుకు నీటిని దిగువ గోదావరి లోకి విడుదల చేయడం జరుగుతోందని కలెక్టర్ వెల్లడించారు. అయితే ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, ఆయా శాఖల అధికారులను అప్రమత్తం చేసి క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు వరద తీవ్రతను సమీక్షిస్తున్నామని అన్నారు. ప్రస్తుత లెవెల్ వద్ద నీటి నిల్వలను మెయింటైన్ చేస్తూ ఎగువ నుండి వస్తున్న ఇన్ ఫ్లోకు అనుగుణంగా వరద జలాలను దిగువకు విడుదల చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎస్సారెస్పీ దిగువ ప్రాంతాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, చేపల వేట, ఈత సరదా కోసం ఎవరు కూడా గోదావరి పరీవాహక ప్రాంతం వైపు వెళ్లకూడదని కలెక్టర్ అన్నారు. ముఖ్యంగా కొడిచెర్ల, చాకిరియాల్, సావెల్, తడపాకల్, దొంచందా, గుమ్మిర్యాల్ గ్రామాల వద్ద ఎవరు కూడా గోదావరి వైపు వెళ్లకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బంది అందరూ అంకితభావంతో పనిచేయాలని, ప్రాణ నష్టం వంటి అవాంఛనీయ ఘటనలు సంభవించకుండా అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అప్రమత్తతతో కూడిన చర్యలు చేపడుతోందని, పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా కల్పించారు. లో లెవల్ వంతెనలు, కాజ్ వేల మీదుగా, రోడ్ల పై నుండి వరద జలాలు ప్రవహిస్తున్న మార్గాలలో ప్రతి చోట అధికారులు, సిబ్బందిని అందుబాటులో ఉంచి, పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని అన్నారు. వరద ప్రభావిత గ్రామాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉంటూ అధికార యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ ప్రజ్ఞాన్ మాల్వియా, ఎస్సారెస్పీ ఇరిగేషన్ అధికారులు శ్రీనివాస్, రామారావు, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.



## సీఎం వ్యక్తిగత సహాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు జైపాల్ రెడ్డి తండ్రి ఇంటివల మరణించగా ఆయన స్వగ్రామం నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునూతల మండలం తీర్మాలాపూర్ గ్రామంలోని నివాసానికి వెళ్లి జైపాల్ రెడ్డి తండ్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.

## ఓటరు జాబితాపై వివిధ పార్టీ నాయకులతో సమావేశం



**పెద్ద కొడప్గల్ ఆగస్టు 30 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఓటరు జాబితా సవరణపై మండల ప్రత్యేక అధికారి కిషన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి ఎంపీడీవో లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు ఉంటే శనివారం సాయంత్రం లోపు తెలియజేయాలని సూచించారు. గ్రామం వారిగా ఓటరు సంఖ్యను సభాముఖంగా చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల పదాధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలి..

### ప్రధాని మోదీ మాతృమూర్తి పై అసభ్యకర భాష , దూషణలు కాంగ్రెస్‌కు సంస్కారానికి నిదర్శనం

### కరీంనగర్ బిజెపి జిల్లా శాఖ, అసెంబ్లీ శాఖ నేతల డిమాండ్..



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 30 (జనంసాక్షి) :**
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్ లో పాల్గొన్న సభా వేదికపై నుంచి ప్రధాని మోదీ మాతృమూర్తిని దూషిస్తూ , అసభ్యకర వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ సంస్కారానికి నిదర్శనమని బీజేపీ నేతలు మండిపడ్డారు. ప్రధాని మోదీ తల్లిపై కాంగ్రెస్ వ్యాఖ్యలను నిరసిస్తూ బిజెపి జిల్లా శాఖ, కరీంనగర్ అసెంబ్లీ శాఖ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నేతలు , మాజీ మేయర్ సునీల్ రావు , మాజీ డిప్యూటీ మేయర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళపు రమేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ, ప్రధాని మోదీ తల్లి గురించి అసభ్యకర వ్యాఖ్యలు , దూషణలతో కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాల స్థాయికి చేరుకుందని విమర్శించారు. ఆ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేస్తున్న పనికిమాలిన రాజకీయాలను చూసి దేశవ్యాప్తంగా ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. మోదీ తల్లి పై రాహుల్ గాంధీ బీహార్లో నిర్వహించిన సభా వేదికగా ప్రధాని మోదీ తల్లిపై దూషణలు తలెత్తినందున ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మోడీ తల్లి పేదరికంలో నుంచి వచ్చిన విలువలు నేర్పారని, అందువల్లే మోదీ ప్రధాని స్థాయికి చేరుకున్నారన్నారు. ఒక పేద తల్లి కుమారుడు 11 ఏళ్లుగా ప్రధాని పీఠంపై ఉండడాన్ని కాంగ్రెస్ జీర్ణించుకోలేక పోతుందన్నారు. మోడీ తల్లిని దూషిస్తూ , కాంగ్రెస్ నేతలు చేసిన అసభ్యకర భాషను ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించా లని ఈ సందర్భంగా కోరారు.

**కొత్తపల్లి మండల రూరల్ శాఖ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం...**

ప్రధాని మోదీ మాతృమూర్తి పై అసభ్యకర భాష, దూషణల పై కొత్తపల్లి బిజెపి రూరల్ శాఖ భగ్గుమంది. మండల అధ్యక్షులు కుంట తిరుపతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుంట తిరుపతి మాట్లాడుతూ, ఒక పేద తల్లి కుమారుడు 11 ఏళ్లుగా ప్రధాని పీఠంపై ఉండడాన్ని కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతుందన్నారు. మోడీ తల్లిని దూషిస్తూ , కాంగ్రెస్ నేతలు చేసిన అసభ్యకర భాషను ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని , రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు కడార్ల రతన్ కుమార్ , కోమటిరెడ్డి అంజన్ కుమార్, సోమినేని కరుణాకర్, బోనాల నరేష్, బైరెడ్డి వంశీ, ఇల్లెందుల ఆనంద్, కట్ల శ్రీనివాస్, బోయిన మహేష్, మెరుగు మల్లేశం, రాచకొండ అనిల్, విలాసగరం రామచంద్రం, మల్లెం నాగరాజు, బోనాల అంజన్న తదితరు లతోపాటు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఆస్తి తగాదాలతో చిన్నమ్మను హతమార్చిన తనయుడు



తిరుమల గొంతు కోసి పరారయ్యాడు. ఆస్తి కోసం 7 నెలల గర్భవతిని విచక్షణారహితంగా గొంతు కోయడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న రూరల్ సీఐ లక్ష్మీనారాయణ, ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ లు సంఘటనా స్థలానికి చేరుకొని గర్భవతి అయిన తిరుమల మృతదేహాన్ని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హత్య చేసిన బన్నీ పరారీలో ఉండడంతో మృతురాలి భర్త రాములు ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బన్నీ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపడుతున్నామని జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ తెలిపారు.

## వరద నీరు తగ్గిన తర్వాత పోచారం ప్రాజెక్టు పర్మినెంట్ పనులు రిపేర్ చేయిస్తాం: కలెక్టర్

పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.అలాగే పోచారం ప్రాజెక్టులో వరద నీరు తగ్గిన తర్వాత ప్రాజెక్టు పర్మనెంట్ రిపేరు పనులను చేపడతామని తెలిపారు. అనంతరం పోచారం ప్రాజెక్టు దిగువన జాతీయ రహదారి వంతెనను పరిశీలించి నేషనల్ హైవే అథారిటీ అధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే వంతెన మరమ్మత్తు పనులను చేపట్టాలని ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహా రెడ్డి,రెవిన్యూ,ఇరిగేషన్ శాఖల డిఈ వెంకటేశ్వర్లు,ఎమ్మార్వో శ్రీనివాస్ రావు,ఎంపీడీవో ప్రభాకర్ చారి, తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి,నాయకులు రామ చంద్రారెడ్డి, విక్రాంత్ రెడ్డి, సంజీవులు,వాసురెడ్డి,షాహిద్ పాషా,శ్రీధర్ గౌడ్,జీవరత్నం, దీనికి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## కమిషన్లకు కేరాఫ్ అడ్రస్ పుట్ట మధు..!

చేపల చెరువులు, ఫామ్ హౌస్ లు, ఆస్తిపాస్తులు ఎక్కడివి..? కమిషన్లతోనే సంపాదించినది కాదా..? అని నిలదీశారు. శనివారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తమ నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు మచ్చలేని నాయకుడు.. అవినీతి, అక్రమాలను దరిదాపులోకి సైతం రానివ్వని ఉన్నతమైన వ్యక్తి అని అన్నారు. పుట్ట మధు మాటలు చూసి మంథని నియోజక వర్గ ప్రజలు నవ్వుకుంటున్నారు..? అయినా సిగ్గు లేకుండా మంత్రి శ్రీధర్ బాబుపై నిందలు.. ఆరోపణలు చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు తో మీకు కమిషన్లు వచ్చాయి తప్ప.. మంథని నియోజక వర్గంలోని రైతాంగానికి చుక్క నీరు అందలేదన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి గుండారం రిజర్వాయర్ వరకు టు టిఎంసి పైప్ లైన్ నిర్మించి ఎక్కడి నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా ముత్తారం మండలంలోని వేలాది ఎకరాలను సస్యశ్యామలం చేసిన చరిత్ర మంత్రి శ్రీధర్ బాబు దని అన్నారు. పనికిరాని కాళేశ్వరం ప్రాజెక్టు, గోదావరి బ్యాక్ వాటర్ తో పంట పొలాల ముంపు పాపం, రైతుల కన్నీటి ఘోష పుట్ట మధు, కెసిఆర్ కే దక్కుతుందన్నారు. ఇప్పటికైనా పుట్ట మధు తన బుద్ధిని మార్చుకోవాలని లేకుంటే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు.

## పోలీసు శాఖలో చేసినసేవలను మరువలేం

### నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయిచైతన్య



పోలీస్ శాఖలో ఎంతో పనివత్తిడితో విధులు నిర్వహించి ఎలాంటి రిమార్కు లేకుండా పదవి విరమణ చేయడం ఎంతో గోప్పవిషయమని పోలీసు కమిషనర్ సాయిచైతన్య అన్నారు. నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ లో శనివారం వీఆర్ లో ఉన్న సర్కిల్ ఇన్స్ పెక్టర్ డి.ఎల్లయ్య గౌడ్, సి.సి.ఆర్.బిలో ఉన్న ఎస్సై తాళ్ళ నర్సింలు, టాస్క్ ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్ ఎల్. యాకుబ్ రెడ్డి శనివారం పదవి విరమణ పొందారు. వీరికి పోలీసు కమిషనర్ శాలువాలతో సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సర్టిఫికేట్ (జ్ఞాపికల) తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సీపీ సాయి చైతన్య మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పక ఉంటుందని, మీరు డిపార్టుమెంట్ కు చేసిన సేవలు ఎంతో ఘననీయమన్నారు. పదవి విరమణ అనంతరం మీకు ఎలాంటి అవసరం వచ్చిన మీకు ఎల్లవేళల సహాయపడుతామని మీరు మీ కుటుంబ సభ్యులు అయురారోగ్యాలతో ఉండాలని, మీ పిల్లల భవిష్యత్తు భాగుండాలని ఆకాంక్షించారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి, రిజర్వు ఇన్స్ట్రక్టర్స్ శ్రీనివాస్, తిరుపతి, ఆఫీస్ సూపరింటెండెంట్ లు శంకర్, బషీర్ అహ్మద్, షకీల్ పాషా, పదవి విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు.